



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 14 జూన్ 2025

పేజీలు 10







## ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యాపార

# నిలువు దోపిడీ

### యూనిఫామ్, బుక్స్, షూ, టై, బెల్టు, లను అమ్ముకుంటూ ఓ దందా

**అమరాపురం మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం విద్యార్థినీ విద్యార్థులకు ఎనలేని సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీలో సేవలందిస్తుంటే, ప్రైవేట్ కార్పొరేటర్ల విద్యాసంస్థలు మాత్రం బహిరంగంగా విచ్చలవిడిగా బుక్స్ అమ్ముకుంటూ అన్ని విద్యా సంస్థలు విద్య వ్యాపార దందాకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కేవలం ధనార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా బహిరంగంగా విద్యాసంస్థలను అంగళ్లుగా మార్చి బుక్స్, యూనిఫామ్ పేరుతో అక్రమ వ్యాపారం చేస్తుంటే, అధికారులు మాత్రం ఆవైపుగా చూడకపోవడం ఆంత అంతర్యం ఏమిటో ప్రశ్నించే వారే కరువయ్యారు. మరోవైపు మేము నిర్ణయించిందే ఫీజు, ప్రభుత్వ నిబంధనలు మా దగ్గర పని చేయవని వేలాది రూపాయలను అడ్మిషన్ ఫీజుల రూపంలో తల్లిదండ్రుల నుంచి

ఇటీవల కాలంలో విద్యను వ్యాపారం చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్న ప్రైవేట్ విద్యాసంస్థలు అటు సామాన్య, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అంగడి సరుకుగా మారుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దందా సమాజంలో కొనసాగుతోంది. మండల కేంద్రంగా కొన్ని ప్రైవేట్ కార్పొరేటర్ల విద్యా సంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూ విద్యభ్యాసం పేరుతో నిలువు దోపిడీ.



వసూలు చేస్తున్నారని బహిరంగ సమాచారం. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే యూనిఫామ్, బుక్స్, షూ, టై, బెల్టు, విద్యాసంస్థలను వ్యాపార సామ్రాజ్యాలుగా మార్చుకుని మా వద్ద మాత్రమే కొనాలి అనే హుకుం జారీ చేయడం, విద్యార్థుల తల్లిదండ్రులు చేసేదేమి లేక దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. కనీస మౌలిక వసతులు, అర్హులైన ఉపాధ్యాయులు లేకుండానే ఎన్నికల ప్రచారం తలపించే విధంగా రంగురంగుల కరపత్రాలతో, అసత్య ప్రచారాలు నిర్వహిస్తున్నారు. అధికారులు మాత్రం ఒక్క రోజైనా పాఠశాల తనిఖీ చేస్తున్నట్లు లేదు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి,ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆర్థిక దోపిడిని అరికట్టి యూనిఫామ్ బుక్స్,షూ,టై, బెల్టులను విక్రయించే విద్యాసంస్థలను సీజ్ చేసి,గుర్తింపు రద్దు చేసి, వారిపై కేసులు పెట్టైనా ఈ దందాలు అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పాఠశాల బస్సుల్లో ప్రయాణించే విద్యార్థినీ విద్యార్థులు బస్సులో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించి చిన్నపిల్లల ప్రాణాలు కూడా లెక్కచేయకుండా బస్సులు నడుపుతున్నారని అని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ మేరకు ప్రైవేట్ కార్పొరేటర్ విద్యాసంస్థల బస్సులు వారి వ్యాపార దందాపై అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే.౦౦1

## అవధూత శ్రీ ఎర్రితాత
# ఆరాధనోత్సవాలు ప్రారంభం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో శాంతి దామంలో వెలిసిన అవధూత శ్రీ ఎర్రితాత ఆరాధనోత్సవాలు స్వస్థి శ్రీ క్రోధి నామ సంవత్సరం జ్యేష్ఠ బహుళ విదియ శుక్రవారం శ్రీ అవధూత శ్రీ ఎర్రితాత 89వ ఆరాధన ఉత్సవాలు ఘనంగా మొదలయ్యాయి. శుక్రవారం ఉదయం శ్రీ ఎర్రితాత ఆలయం లో నాందీ పూజ వైభవంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామి వారికి గణపతిపూజ, గోపూజ, గంగపూజ, ధ్వజరోహణము, స్వస్తి పుణ్యహవాచనము రాత్రి నంది వాహన సేవ నిర్వహిం చారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని మొక్కలు తీర్చుకున్నారు.





## తాగునీటి పైపులైను పనులకు
# భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

### శాశ్వతంగా తీరనున్న పైతోట వాసుల తాగునీటి సమస్య

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణ పరిధిలో ఉన్న పైతోట వాసుల తీగునీటి సమస్యను శాశ్వతంగా తీర్చడానికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శుక్రవారం తాగునీటి పైపులైను పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణం సందర్భంగా పైపులైన్ పనులు చేయడంలో జాప్యం జరిగిందన్నారు. రహదారి పూర్తి అయ్యాక సంబంధిత యంత్రాంగం ఈ పనులు చేయకపోవడంతో జాతీయ రహదారుల నిర్వహణ మండలి దృష్టికి తీసుకెళ్లి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పబ్లిక్ హెల్త్ శాఖ ద్వారా రూ.83 లక్షలు మంజూరు చేయించి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. అలాగే అమృత్ 2 కింద త్వరలోనే ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే పథకం త్వరలో ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, కౌన్సిలర్లు సంజీవప్ప, ప్రశాంతి, జ్యోతి, మాజీ కౌన్సిలర్లు టంకశాల హనుమంతు, బండి భారతి, పారాళు పురుషోత్తం, పారాళు ధనార్జున, పైతోట అంజి,

మిగతా 2లో



## అనిల్ నువ్వు
# సూపరయ్యో!!

- ప్లాస్టిక్‌ను పాతేసేందుకు తెరపైకి బట్ట సంచులు
- కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ల మహిళలకు ఉపాధి
- వినూత్నంగా చీరల నుండి సంచులు
- ప్రతిరోజు వేలల్లో చీరసంచుల తయారీ
- మరోసారి అందరి మన్ననలు పొందుతున్న డిస్కవర్ అనిల్ కుమార్

04



## పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే
# పనులు మొదలు పెట్టండి

### జలవనరుల శాఖ మంత్రికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

**హంద్రీనీవా కాలువ డిస్ట్రిబ్యూటరీలు, పండమేరు బ్రిడ్జి నిర్మించాలన్న సునీత**

### సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు

**రామగిరి మేజర్ న్యూస్**

రాప్తాడు నియోజకవర్గంలో కీలకంగా ఉన్న అప్పర్ పెన్నార్ (పేరూరు) ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు ప్రారంభించాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రితో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా

మిగతా 2లో



## హొస గుడ్డంలో రైతులకు సబ్సిడీ వేరు శనగ పంపిణీ

డి. హిరేహాళ్ మేజర్ న్యూస్ : మండలం లోని హొ స గుడ్డం గ్రామ ములో శుక్రవా రం రైతులు కు సబ్సిడీ వేరుశనగ విత్తన పంపిణీ చేసారు. ఈ పంపిణీ కార్యక్రమానికి గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు వన్నూరు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వన్నూరు స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ వేరుశనగను రైతులందరూ సకాలంలో ఆర్బిక కేంద్రాల వద్ద వచ్చి తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైను పనులకు

## భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి

మధు, రామంజి, కావలి రవి,ఆనంద్ తో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

**బళ్లారి.. చిక్కజాజూరు డబ్లింగ్ పనులకు ఆమోదం :**

బళ్లారి, చిక్కజాజూరు రైల్వే లైను డబ్లింగ్ పనులకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపినట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. రూ.3,340 కోట్లతో బళ్లారి నుండి ఓబుళాపురం, సోమలాపురం, మొలకాల్మూరు, వెల్లికెర, బాలేన హళ్లి మీదుగా చిక్కజాజూరు వరకు సుమారు 185 కి.మీ. డబ్లింగ్ పనులకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పనుల ద్వారా రాయదుర్గం నియోజకవర్గంలో దాదాపు 50కి.మీ. డబ్లింగ్ పనులు జరుగుతాయన్నారు. ఈ పనులకు ఆమోద ముద్ర వేసినందులకు ప్రధాని నరేంద్ర మోడి, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, రైల్వే శాఖ సహాయమంత్రి సోమన్నకు ఎమ్మెల్యే కాలవ కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ సేవలు మరువలేనివి : ఎస్ఐ శివ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు చేయడమే పోలీస్ విధి నిర్వహణ అని, పోలీసుల సేవలు మరువలేనివని ఎస్ఐ శివ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక బెలుగుప్ప పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ రవి కుందుర్పి పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యాడు. అనంతరం శుక్రవారం ఎస్ఐ శివ మరియు ఏఎస్ఐ రాందాస్, వారి సిబ్బందితో పాటు పూల మాలు, శాలువాలుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివ మాట్లాడుతూ బెలుగుప్ప స్టేషన్ లో పని చేస్తున్నా కానిస్టేబుల్ రవి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తెలుసుకుని వారి సమస్యలు పరిష్కరించేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఐ శివ, ఏఎస్ఐ రామదాసు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## పంటల సాగుకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలి

### జిల్లా వ్యవసాయ అధికారి యూ. ఉమామహేశ్వరమ్మ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా రైతులకు ఖరీఫ్ సీజన్లో పంటల సాగుకు విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా లేకుండా... అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి యూ.ఉమామహేశ్వరమ్మ సూచించారు. శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో కోరమండల్ ఇంటర్నేష నల్ లిమిటెడ్, ఎంఎఫ్ఐఎల్ (మహాధన్) కంపెనీ ఆధ్వర్యంలో ఈపాస్, ఆధార్,బయోమెట్రిక్ మిషన్లను పంపిణీ , ఖరీఫ్ 2025-26 సంవత్సరంలో ఎరువుల పంపిణీ సంబంధించి వివిధ కంపెనీల సేల్స్ ప్రతినిధులు, హోల్సేల్ డీలర్లు, రిటైలర్ డీలర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ జిల్లా కేటాయించిన ఎరువులను కంపెనీల ప్రతినిధులు ఎప్పటికప్పుడు సరఫరా చేయాలని ఆదేశించారు. ఎరువులను ఈపాస్ ద్వారా మాత్రమే, ఎంఆర్పి ధరలకు మాత్రమే విక్రయించాలన్నారు. గతంలో ఇచ్చిన ఈపాస్ మిషన్ల లో ఆధార్ బయోమెట్రిక్ సాఫ్ట్వేర్ లో మారడం వలన ఎల్వో ఆర్డి సర్వీస్ నుంచి ఎల్1 ఆర్ డి సర్వీస్ సంబంధించి ఈపాస్ మిషన్లు 785 కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో ఇఫ్కో కంపెనీ కు వీటిని 169, ఎస్పిఐ సి కంపెనీ ద్వారా 269, జి ఎఫ్ ఎల్ కంపెనీ ద్వారా 218 , మహాధన్ కంపెనీ ద్వారా 129 ఈపాస్ మిషన్లు కేటాయించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 169 ఈపాస్ మిషనులు, మహాధన్ కంపెనీ ద్వారా 129 మిషన్లు వచ్చాయని, డీలర్లకు 59 ఈ పాస్ డివైస్ లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ టెక్నికల్ ఏవో వంశీ క్రిష్ణ, ఎరువులు కంపెనీ సేల్స్ ఆఫీసర్స్, డీలర్లు పాల్గొన్నారు.

## పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు మొదలు పెట్టండి

మొదటి పేజీ తరువాయి

భేటి అయ్యారు. రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో ప్రధానంగా.. అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ (పేరూరు) పనులు ప్రారంభం చాలని విజ్ఞప్తి చేశారు. ఇందు కోసం పెండింగ్ లో ఉన్న భూసేకరణ మొదలు పెట్టాలని.. గతంలో భూములిచ్చిన రైతులకు పరిహారం మంజూరు చేయాలన్నారు. హంద్రీనీవా కాలువ పరిధిలో 1.10లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం మేరకు డిస్ట్రి బ్యూటరీలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం 17కోట్లతో తయారుచేసిన అంచనాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. అలాగే పండమేరు వాగుపై రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి 4.90కోట్లు నిధులు మంజూరు చేయాలన్నారు. గత ఏడాది భారీ వర్షాలకు తెగిపోయిన కనగానపల్లి సాగునీటి చెరువు మరమ్మతుకు నిధులు ఇవ్వాలన్నారు. నడిమివంకకు రక్షణ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు గురించి చర్చించారు. దీనిపై మంత్రి నిమ్మల రామానా యుడు సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే ఈ అంశాలు తన దృష్టికి వచ్చాయని.. వెంటనే అధికారులకు ఇందుకు సంబంధించిన ఆదేశాలిస్తామ న్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కూడా చర్చించి.. పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

## పెద్ద తండాలో సికిల్ సెల్ వ్యాధి రక్త పరీక్షలు



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్ద తాండ ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి ఆధ్వర్యంలో గ్రామస్తులకు సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన కల్పించినట్లు ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్ తెలిపారు. మండలంలోని పెద్ద తండాలో శుక్రవారం 0 నుంచి 45 ఏళ్ల లోపు వాళ్లకి రక్త పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి మాట్లాడుతూ రక్తసంబం ధం, రుగ్మత, వంశపారంపరంగా సికిల్ సెల్ వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి 40ఏళ్ల లోపు ఉన్న ప్రజలందరికీ రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మలేరియా నివారణ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. మలేరియా అంతం మనతోనే అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు సుశీలమ్మ, నాగ శంకర్, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆరోగ్య సహాయకులు సంపత్, నాగరాజు, ఏఎన్ఎం లు వనజ్యోతి, లక్ష్మి, జ్యోతి, ఉషా మౌనిక, ఎం ఎల్ హెచ్పి లు అమృత, బాల చౌడేశ్వరి, అనురాధ, శ్రావణి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారిగా బి రామకృష్ణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ మండల వ్యవసాయ అధికారిగా బి రామకృష్ణ బదిలీలో భాగంగా ఇక్కడికి వచ్చారు. స్థానిక ఏడిఏ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారిక బి రామకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇంతకు మునుపు యల్లనూరు మండలంలో విధులు నిర్వర్తిస్తూ ఉరవకొండ మండలానికి బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఏవో శుభకర్ కూడేరు మండలానికి బదిలీపై వెళ్లారు. మండలంలోని రైతులకు అందుబాటులో ఉంటానని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలను అర్హత కలిగిన ప్రతి రైతుకు అందేలా కృషి చేస్తానని తెలిపారు.

## రేపు దివ్యాంగులు, వయోవృద్ధులకు ప్రత్యేక శిబిరం

### ఎంపీడీవో రవిప్రసాద్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ వ్యాప్తంగా విభిన్న ప్రతిభావం తులు, వయోవృద్ధులకు అవసరమైన ఉపకరణాల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఉపకరణాల అంచనా నిమిత్తం ఈ నెల 15వ తేదీ ( ఆదివారం ) స్థానిక ఎస్ కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవకాశాన్ని వయోవృ ద్ధులు, విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైకల్యాన్ని పరీక్షించి చేతి కర్రలు, వాకర్లు, వినికిడి పరికరాలు పంపిణీ చేస్తారని తెలిపారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల పరిధిలోని మల్యాం గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకుడు శరబన్న గౌడ మాట్లాడుతూ ప్రభుత్వము విద్యార్థులకు పాఠశాల ప్రారంభ దశలోనే పుస్తకాల పంపిణీ చేసింది విద్యార్థులు శ్రద్ధగా ఇష్టంతో చదివి మంచి మార్కులు తేవాలని విద్యార్థులకు సూచించారు. మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి కూలీనాలి పోయి మిమ్మల్ని చదివిస్తూ ఉన్నారు, వారి ఆశలను అడియాస చేయకుండా శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల చైర్మన్ రామన్న, వైస్ చైర్మన్ కృష్ణవేణి, హెడమాస్టర్ ఫయాజ్ మల్యాం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ప్రభాకర్, యువరాజ్ గౌడ్, శరభనాగౌడ్ కృష్ణ రెడ్డి, చంద్ర శేఖర్ గౌడ్, వద్దే కిష్టప్ప, కురబ వన్నూరుస్వామి, చిన్న మాబు, కురబ సూరి, మరెన్న, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ...

## బడి పిల్లలకు ఒక వరం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంతో పారదర్శకంగా అమలు చేస్తుందని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఇంద్రావతి మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు, తెదేపా నాయకులు సుధాకర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఇంద్రావతి మండల ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం రవికుమార్ తో కలిసి బడి పిల్లలకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేశారు. రాజకీయాలకు అతీతంగా ఎలాంటి బొమ్మలు లేకుండా కిట్లు ఎంతో నాణ్యత ప్రమాణాలతో అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్పర్సన్ ఓబులమ్మ, తెదేపా నాయకులు గోవిందు, రామకృష్ణ బడి పిల్లలు పాల్గొన్నారు.



## శాప్ డైరెక్టర్‌గా ఎన్నికైన బొమ్మినేని శివకు వాకింగ్ మిత్రుల బృందం సన్మానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర శాఫ్ డైరెక్టర్ గా నూతనంగా ఎన్నికైన బొమ్మినేని శివ ను శుక్రవారం హౌసింగ్ బోర్డ్ లో ఆయన నివాసంలో వాకింగ్ మిత్రుల బృందం అధ్యక్షులు తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో కలసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపి.. శాలువా కప్పి సన్మానించారు. భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరడమైనది, వాకింగ్ మిత్ర బృందం తరఫున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేష్ ,పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ ( పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర అధ్యక్షులు ) వర్ల శంకర్, జర్నలిస్ట్ రామారావు, నాగరాజు,గంగాధర్,వినోద్, లింగం నాయుడు, డబ్బర వెంకటేష్,నారాయణరెడ్డి, నారాయణస్వామి, విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌పిటి, ఎల్‌పిహెచ్, పిఇటిలకు శాశ్వత ప్రాతిపదికన బదిలీలు చేపట్టాలి..

### పదోన్నతులు కల్పించి సమస్యను పరిష్కరించాలి.. ఎస్‌టియు డిమాండ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రస్తుతము చేపట్టిన బదిలీల లో ప్రతి మండలములో ఎల్ పి టి లకు 3 ఖాళీలు చూపించాలి. ప్రతి సంవత్సరము ఎల్‌పిటిలు, ఎల్‌పిహెచ్‌లు, పిఇటిలు, డిఇఒ పూల్ లో ఉన్నారని బలవంతంగా బదిలీ చేయడం జరుగు తున్నది. కావున ప్రమోషన్‌లు కల్పించి శాశ్వత ప్రాతిపదికన వారికి అవకాశం కల్పించాలని వారిని మానసికంగా క్షోభకు గురిచేయకుండా చూడాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి కోరారు. కోరడమైనది. ఎల్‌పిటి, ఎల్‌పిహెచ్, పిఈటిలకు జిల్లా సంఘము ఎల్లవేళలా వెన్నంటి ఉంటుందని రాష్ట్ర సంఘము కూడా వారికి సంపూర్ణ సహకారం మద్దతు తెలిపి రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి న్యాయమైన డిమాండ్ లకు తగున్యాయం రాష్ట్ర నాయకత్వం చేస్తుందన్నారు. అలాగే మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్‌లో పదోన్నతి, బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు జి హరిప్రసాద్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి కె చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.

### ఉదిరిపికొండ గ్రామంలో

## తాగునీటి సమస్య తీర్చిన పయ్యావుల సోదరులు..

**కొన్ని సంవత్సరాలుగా త్రాగనీటి ఎద్దడి..**

**ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు, తెదేపా సీనియర్, నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు రుణపడిఉంటాం...**

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల పరిధిలోని ఉదిరిపికొండ గ్రామం నందు గత కొన్ని సంవత్సరాలుగా త్రాగు నీటితో అరకొరగా ఇబ్బందులు ఎదుర్కొనేవారు, గ్రామంలో తాగునీటి కొరకు మండల అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని నీటి సమస్యపై ఎవరు దృష్టి సారించి లేకపోవడంతో గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున బళ్లారి రోడ్డు జాతీయ రహదారిపై రాస్తారోకో ధర్నా కార్యక్రమం చేపట్టారు, ఈ విషయం గ్రామంలోని తెదేపా నాయకులు మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులు దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే అధికారులను అప్రమత్తం చేసి త్రాగునీటి కోసం బోరు వేయడం జరిగినది, ఆ బోరు నందు నీటి పుష్కలంగా సమృద్ధిగా రావడంతో, వెంటనే బోరు నుండి మోటర్ పంప్ ఏర్పాటు చేసి ప్రత్యేకంగా గంగపూజ చేసి



నీటిని బయటికి మోటార్ పంపుద్వారా నీటిని శుక్రవారంవిడుదల చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా నీటి సమస్య గ్రామం లో నెలకోవడం వల్ల బోరు మోటర్ ను బిగించడం వల్ల నీరు పుష్కళంగా ఉబికి రావడం చాలాసంతోషంగా ఉందని ఇందుకు సహకరించిన పయ్యావులసోదరులకుగ్రామంలోని ప్రజలు, మహిళలు ప్రత్యకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీర్ నాగసింధు, పంచాయతీ సెక్రెటరీ పరమేష్ లతో పాటు టీడీపీ నాయకులు పోల మహేష్, పాల వెంకటేష్, ధనుజయ, వీరుపాక్షి, వీరభద్ర,మహబ్ బాష, రాము,భం భం స్వామి, రమేష్,నూర్ బాష, సన్నప్ప, పక్కిరప్ప, బీజేపీ ఎర్రిస్వామిలతో పాటు గ్రామ ప్రజలు పాలుగోన్నారు.

## మలేరియా సోకకుండా గ్రామంలో విస్తృత అవగాహన

**పెద్ద తాండ ఆరోగ్య ఉప కేంద్రంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ**

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రాణాంతకమని, వాటి మూలాలు మురికి నీటి నిల్వల వద్ద ఉన్న లార్వాలు దోమలుగా ఎదగడమేనని, వాటి నిర్మూలనకు ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ సుశీల తెలిపారు. మలేరియా మాస్రోత్సవ కార్యక్రమంలో భాగంగా వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్ద తండా ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి ఆదేశాల మేరకు ఆరోగ్య సిబ్బంది శుక్రవారం మలేరియా వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్ మాట్లాడుతూ మలేరియా విష జ్వరం దోమ కాటుతో వస్తుందని సూచించారు. తమ ఇళ్ల వద్ద, పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. దోమ పుట్టకుండా, కుట్టకుండా అవసరమైన జాగ్రత్తలు అనుసరిస్తే జ్వరాలు ప్రజలే అవకాశం ఉండదన్నారు. తొలుత చలిగా అనిపించి తర్వాత అధికంగా జ్వరం వచ్చి చమటలు పట్టి జ్వరం తగ్గిపోతే అది మలేరియా జ్వరం



లక్షణంగా గుర్తించుకోవాలన్నారు. అలాంటి లక్షణాలు సోకిన వెంటనే డాక్టర్లను సంప్రదించి వైద్యం పొందాలని లేదంటే జ్వరం ప్రభావం మెదడుకు చేరి మరణం సంభవించే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. దోమ కుట్టకుండా దోమతెరలు వాడడం, మస్కిటో కాయిల్స్ వినియోగించడం, సాయంత్రం వేళ వేపాకు పొగ వేసుకోవడం లాంటి చర్యలు చేపట్టాలన్నారు. రాత్రిపూట తలుపులు మూసి దోమలు రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని, మురికి నీటి నిల్వల వద్ద ఆయిల్ బాల్స్ వేయడం ద్వారా దోమల వ్యాప్తి అరికట్టవచ్చని సూచించారు. గ్రామంలో మలేరియా వ్యతిరేక మాసొత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఆ నలుగురు సేవా సమితికి రూ.5వేలు విరాళం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు ఆనంద్ వారి కుమారుడి యొక్క పుట్టినరోజు సందర్భంగా ఆ నలుగురు సేవా సమితికి 5000 రూపాయలు అందజేశారు. ఆ నలుగురు సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతు తోడుగా విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ నలుగురు సేవా సమితి తరపున ఆనంద్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ అదే విధంగా వారి కుమారుడు ప్రజ్వల్ సాయి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం హెచ్‌ఎంసి కాలనీ శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలోశుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం లలిత సహస్రనామ భజన, కుంకుమార్చన పల్లకి సేవ అనంతరం ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రావులుడికిలో గ్రామసభ.

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావణుడికి గ్రామం లో శనివారం గ్రామసభ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బారెన్ సాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి తాడపత్రి నియోజకవర్గ శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి హాజరు అవుతున్నారని గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని గ్రామస్తులని ఆయన సూచించారు.

## విరబూసిన బ్రహ్మ కమలాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో ముత్తులూరు అనిత, పెన్నహోబిలం ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ ముత్తులూరి అశోక్ కుమార్ దంపతుల గృహం పెరట్లో బ్రహ్మ కమలాలు విరబూసాయి. ఎప్పుడో ఎంతో అరుదుగా పూసే బ్రహ్మకములాలు శుక్రవారం వేకువ జామునే ఒకేసారి రెండు బ్రహ్మ కమలాలు విరబూయడంతో ముత్తులూరు అనిత కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆనందం పంచుకున్నారు. బ్రహ్మ కమలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో ప్రత్యేకత కలిగిన పుష్పాలు వారి గృహంలో వికసించడంతో స్థానిక మహిళలతో పాటు గ్రామస్తులు వాటిని చూసేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ ముత్తులూరు అనిత మాట్లాడుతూ తమ ఇంట్లో బ్రహ్మ కమలాలు వికసించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సరిగ్గా నాలుగేళ్ల క్రితం ఈ మొక్కను నాటినట్లు తెలిపారు. గతంలో ఇదివరకే మూడు సార్లు కమలాలు విరబూసినట్లు తెలిపారు.

## తల్లికి వందనం.. విద్యార్థులకు వరం

### తల్లుల అకౌంట్‌కి నగదు జమా




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** తల్లికి వందనం సంబందించిన డబ్బులు శుక్రవారం నుంచి డబ్బులు తల్లుల అకౌంట్ కి జమవుతున్నాయి. అకౌంట్స్ లో చెక్ చేసుకోండి టిడిపి నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికా ర్జున తెలిపారు. ఈ పథకానికి సంబందించిన జాబితాలు అన్నీ సచివాలయంలో ఉన్నాయి. డబ్బు లు రాని వాళ్లకు కారణం ఏమిటో జాబితాలో ఉన్నాయి. వాటిని సరిచేసి అప్ లోడ్ చేస్తే వారికి కూడా డబ్బులు పడుతాయి. అర్హులకు అందరికి డబ్బులు పడుతున్నాయి. అన్నీ సచివాలయంలోను జాబితాలు పిడిఎఫ్ లో పెట్టించుకొని అడిగిన వారందరికీ వాట్సాప్ లో పంపించాలని, ముఖ్యంగా రాష్ట్రం ఇంత ఇబ్బంది లో ఉన్నా ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్ కు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ టిడిపి నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపి ఈ విషయం ప్రజల్లోకి తీసికొని వెళ్లి అందరితో బాగా చర్చించాలని, ఒకటవ తరగతి విద్యార్థులకు మరియు ఇంటర్మీడియట్ ఫస్టియర్ విద్యార్థులకు జులై ఐదవ తేదీ లోపల డబ్బులు జమ చేస్తారని తెలిపారు.

JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY
ANANTAPUR :: ANANTHAPURAMU-515002 (A.P.)INDIA

e-Procurement Tender Notice

| | |
|---|---|
| 1 | Solar On grid Inverter Set for commercial on the top of the Residence of Vice-Chancellor, JNTUniversity, Ananthapuramu. WithTender ID No. 819717 |

Further Details can be seen at e-procurement market place i.e., www. tender.apeprocurement.gov.in

Sd/- REGISTRAR



## ప్రతిరోజు యోగా చేస్తే
# మానసిక ఒత్తిడి దూరం

### డియంహెచ్ఓ డా.ఈబి.దేవి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** యోగాసనాలు క్రమ పద్ధతిలో చేస్తే మన ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతిరోజు యోగా చేస్తే మానసిక ఒత్తిడి దూరం అవుతుందని డియంహెచ్ఓ డా.ఈబి.దేవి తెలిపారు. శుక్రవారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా అనంతపురం పట్టణం లోని ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో డిపో మేనేజర్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డియంహెచ్ఓ మాట్లాడుతూ యోగాసనాలు, మన సంస్కృతి సాంప్రదాయాల గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయా లన్నారు. ప్రతిరోజు యోగా చేయడం వలన సంతోషంగా ఆరోగ్యంగా ఉంటూ హాస్పిటల్ వెళ్లే పని తగ్గుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ నెల 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి తప్పకుండా హాజరు హాజరుకావాలని పిలుపునిచ్చారు. దైనందిక కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజు 45 నిమిషాలు యోగా మెడిటేషన్ కు కేటాయించి యోగాసనాలు మెడిటేషన్ చేయడం వలన మిగిలిన టైం రోజంతా సంతోషంగా ప్రశాంతతతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ నాగభూపాల్, లా ఆఫీసర్ చంద్రశేఖర్, ఆయుష్ డాక్టర్స్ డా.రామ్ కుమార్, డాక్టర్ లాల్యానాయక్, డెమో త్యాగరాజ్, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, యోగా గురువులు కృష్ణవేణి, గురురాజారావు, ఆర్టిసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టికేలకు కదిలిన కార్పొరేషన్ యంత్రాంగం

### 46వ డివిజన్ ప్రధాన కాలవలో గ్యాంగ్ వర్క్..

### ఫలించిన జనసేన వీర మహిళ విజయదుర్గ కృషి..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం ఒకటవ రోడ్డు నుండి ఐదవ రోడ్డు డ్రైనేజీ మురుగు నీరంతా ఈ కాల్వ ద్వారానే వెళ్లి నడిమి




ఇదేనా స్వచ్ఛ అనంత...
ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోరా..?
- ఒకటవ రోడ్డు నుండి ఐదవ రోడ్డు డ్రైనేజ్ వాటర్ అంతా ఈ కాలువ ద్వారానే నడిమివంకలో కలవాలి..
- వర్షాలు ప్రారంభమైన పూడిక తీయని పారిశుద్ధ్య కార్మికులు..- జనసేన వీర మహిళ విజయ దుర్గ ఆగ్రహం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని 46వ డివిజన్ 10వ క్రాస్ ఎస్ ఎస్ బి ట్యుటోరియల్ బ్యాక్ సైడ్ ఇమామ్ సాబ్ కాలువలో పూడిక చెత్తాచెదారం ప్లాస్టిక్ కవర్లు పేరుకుపోయి డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. స్థానిక ప్రజలు దుర్వాసన తాళలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదేనా స్వచ్ఛ అనంత అంటే అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే పలుసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం ఏమిటని జనసేన వీర మహిళ విజయదుర్గ నగరపాలక అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఒకటవ రోడ్డు నుండి 5వ రోడ్డు వరకు డ్రైనేజీ వాటర్ అంతా ఈ కాల్వ ద్వారానే నడిమి వంకలోకి కలుస్తుంది. అలాంటి ఈ కాలువ పూడిక తీయకపోవడంతో ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో వర్షపు నీరు వెళ్లే మార్గం లేక రోడ్లపై ప్రవహిస్తుంది. గత రెండేళ్ల క్రితం వరదలు సంభవించిన రోజులను గుర్తు చేసుకుంటే అర్థమవుతుంది పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో..? వర్షాలు పడి వరదలు వచ్చి ఇళ్లల్లోకి మురుగునీరు చేరి ప్రజలు నానా ఇబ్బందులు పడితే గాని నగరపాలక సంస్థ అధికారులు పనులు చేయరా అని జనసేన పార్టీ నాయకురాలు విజయదుర్గ నిలదీస్తోంది. ఇప్పటికైనా.. నగరపాలక అధికారులు స్పందించి, ఈ కాలువను పూర్తిగా శుభ్రం చేయని పక్షంలో స్థానిక ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని విజయదుర్గ హెచ్చరించారు.

పారిశుధ్యం.. పరిశుభ్రత ప్రజల మొదటి హక్కు అని నగరపాలక సంస్థ అధికారులు విస్మరించారని చెప్పేందుకు ఈ కాలవే ప్రబల నిదర్శనం. జనసేన వీర మహిళ విజయదుర్గ

వంకలు కలవాల్సి ఉంటుంది. 46వ డివిజన్‌లోని పదవ క్లాస్ ఎస్ఎస్‌బి ట్యుటోరియల్ బ్యాక్ సైడ్ ఈ కాలువ ప్లాస్టిక్ కవర్లు చెత్తాచెదారంతో పూర్తిగా పూడిపోవడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ సమస్యను జనసేన వీర మహిళ దృష్టికి తీసుకెళ్లడంతో ఒకటికి పలు సార్లు మునిసిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో పత్రికల్లో సైతం వార్తలు వచ్చాయి. నగరపాలక సంస్థ అధికారులపై ఒత్తిడి తీసుకురావడంలో జనసేన వీర మహిళ విజయదుర్గ కృషి ఫలించడంతో నగరపాలక సంస్థ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశించడంతో శుక్రవారం పారిశుద్ధ కార్మికులు 46 డివిజన్లోని ప్రధాన కాలువను శుభ్రపరచారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు జనసేన వీర మహిళ విజయదుర్గకు, కమిషనర్ బాలస్వామి కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

### ఏవో పృథ్వీ సాగర్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకు ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సంవత్సరానికి రూ.14000లు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పిఎం కిసాన్ రూ.6000లతో కలిపి మొత్తం రూ.20,000లు మూడు విడతల్లో అందించడం జరుగుతుందిని కావున అన్నదాత సుఖీభవ పథకం కొరకు రైతులందరూ వారి గ్రామాల్లో ఉన్న రైతు సేవ కేంద్రాల్లో తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్ తెలిపారు.



# అనిల్ నువ్వు సూపరయ్యో!!

- ప్లాస్టిక్‌ను పాతేసేందుకు తెరపైకి బట్ట సంచులు
- కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ల మహిళలకు ఉపాధి
- వినూత్నంగా చీరల నుండి సంచులు
- ప్రతిరోజు వేలల్లో చీరసంచుల తయారీ
- మరోసారి అందరి మన్ననలు పొందుతున్న డిస్కవర్ అనిల్ కుమార్

**అనంతపురం, మేజర్ న్యూస్:**

**ఎప్పుడు వచ్చాము అన్నది కాదు అనుకున్నది సాధించామా లేదా అన్నదే ఇక్కడ ముఖ్యం. అదే పంథాలో అనంతపురం నగరాన్ని అభివృద్ధి వైపుకు నడిపించేందుకు శక్తికి మించి ప్రయత్నం చేస్తున్నారు అనంతపురం డిస్కవర్ అనిల్ కుమార్. నిన్న మొన్నటి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నియంత్రణపై అధికారులు ప్రజల్లో అవగాహనకు కృషి చేశారు. పురాతన, ప్రసిద్ధిగాంచిన పలు దేవాలయాల ఆనవాళ్లు కనుమరుగవుతుంటే గుర్తించి తన వంతు అభివృద్ధికి మనుగడకు కృషి చేశారు. పాఠశాలల్లోని పేద విద్యార్థులకు అండగా ఉండడం, మూగజీవాల రక్షణ పక్షులకు గూళ్లు, విరివిగా ఉచితంగా మొక్కల పంపకాలు ఇలా ఒక్కటేంటి ప్రజలకు మంచి చేయాలనే ఆ మంచి తలంపుతో అనంతపురం నగరంలో అభివృద్ధికి తనవంతుగా పలువురు ప్రముఖులను భాగస్వాములను చేస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు మన డిస్కవర్ అనిల్ కుమార్.**

### ప్లాస్టిక్‌ను పాతేసేందుకు తెరపైకి బట్ట సంచులు!!

ప్రజలకు హాని చేసే సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను నియంత్రించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్న విషయం అందరికీ విదితమే. అయితే వీరి చర్యల్లో భాగంగా అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో కూడా కమిషనర్ బాలస్వామి తనదైన రీతిలో ప్లాస్టిక్‌పై ఉక్కు పాదం మోపుతున్నారు. అయితే చిన్న చితక వ్యాపారులు ప్లాస్టిక్ పై పూర్తిగా ఆధారపడి ఉండడం, ప్లాస్టిక్ సంచులు లేని కారణంగా వ్యాపారం సన్నగిల్లుతున్న తరుణంలో ప్రత్యామ్నాయంగా అనంతనగరంలో తెరపైకి బట్ట సంచులు తెస్తున్నారు డిస్కవర్ అనిల్ కుమార్.

### ఓ ఉద్యమంలా బట్ట సంచుల తయారీ..

మహిళలకు మంచి ఉపాధి సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నియంత్రించడమే లక్ష్యంగా బట్ట సంచి ఉద్యమానికి నాంది పలికారు డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యా మ్నాయంగా గత సంవత్సరం సుమారు 150000 బట్ట సంచులు ఉచితంగా ప్రజలకు పంపిణీ చేశారు. అయితే అంతటితో ఆ ఉద్యమాన్ని ఆపకుండా అనంత నగరంలో ఉన్న మహిళా కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్లతో చేతులు కలిపి అక్కడ పని నేర్చుకుంటున్న మహిళల ద్వారా చీరలతో బట్ట సంచులు తయారు చేయిస్తూ ఆర్ ఆర్ ఆర్ కాన్సెప్ట్ ఏఎంసి తో కలిపి రియూస్ అనే నినాదంతో చీరలతో బట్ట సంచులు కుట్టిస్తున్నారు. అందులో భాగంగా ప్లాస్టిక్ సంచులను పాతేయడమే కాకుండా ఎందరో మహిళలకు ఉపాధి కలిగే విధంగా ఒక ప్రణాళిక తో ఈ బృహత్తర కార్యక్రమానికి జీవం పోస్తున్నారు.

రోజుకు సుమారు 1000 సంచులు ఈ గ్రూపు మహిళలు చీరలనుండి తయారు చేయడం ఒక వినూత్న ప్రయత్నం. తద్వారా ప్రతిరోజు సుమారు ఈ మహిళలకు 8వేల రూపాయల సంపాదన కలగడమే కాకుండా మన అనంత నగరం రాష్ట్రంలోనే ఆదర్శ ప్రాంతంగా నిలిచే అవకాశం కూడా లేకపోలేదు. ఇదే విషయంపై **"మేజర్ న్యూస్"** అనంతపురం అనిల్ కుమార్ ను పలకరించగా కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్లలో ఒక్క అనంతపురం నగరంలోనే సుమారుగా 15000 మంది ఉన్నారని వీరందరూ ఈ బట్ట సంచల ఉద్యమంలో భాగస్వాములు కాగలిగితే వారిని నగరపాలక సంస్థ మెప్మా ఈ మహిళలకు తోడ్పాటు ఇవ్వగలిగితే మన జిల్లాలో ఒక్క ప్లాస్టిక్ సంచి కూడా అవసరం ఉండదని తద్వారా కోట్ల రూపాయలు విలువచేసే బట్ట సంచులు ఈ మహిళలే తయారు చేసి వారి కాళ్ళ మీద వాళ్లు నిలబడగలరని తెలియజేశారు.

అయితే వినూత్నంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి అనిల్ కుమార్ కి మొదటి నుండి అండగా నిలబడిన నగరపాలక కమిషనర్ బాలస్వామి కి, డిప్యూటీ కమిషనర్ కి,, మెప్మా పీడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని వారిని ముకులిత హస్తాలతో వేడుకున్నారు.

### రెండు రోజుల సంపాదన రూ. 15,000



ఈ గ్రూపులోని మహిళలకు తాము సంపాదించిన రెండు రోజుల సంపాదన రూ. 15వేలను అనంతపురం అనిల్ కుమార్ అందజేసి అలాగే తమ ఆలోచనతో మూడు వినూత్న డిజైన్స్ చేసిన ముగ్గురు మహిళలకు ప్రత్యేక నగదు బహుమతి కూడా అందజేశారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఒక పర్యావరణ ప్రేమికుడు కేవలం సమస్యలను లేవనెత్తడమే కాకుండా ఆ సమస్యలకు పరిష్కారం ఇది అని చూపడం ఆ పరిష్కారాన్ని అమలులో పెట్టి తద్వారా ఎందరో మహిళలకు జీవనోపాధి చూపించడం హర్షనీయమని అనిల్ కుమార్‌ని అభినందించారు. ఈ బట్టసంచుల ఉద్యమంలో అనంతపురం పురపాలక సంస్థ కూడా భాగస్వాములు అవుతామని ఇది పెద్ద ఎత్తున తీసుకువెళ్తామని కమిషనర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.





## బ్యాంకు ఖాతాకు ఆధార్ లింకు ఉంటేనే తల్లివందనం సొమ్ము జమ

– పెండింగ్‌లో ఉన్న ఇంటర్మీడియట్ ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఈనెల 15 వరకు గడువు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న... తల్లికి వందనం పథకం కింద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడానికి, ఆ విద్యార్థుల తల్లి , ఆధార్ నంబర్లు వారి బ్యాంక్ ఖాతాలతో అనుసంధానించడం తప్పనిసరి అని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి వి రామాంజనేయులు శుక్రవారం తెలిపారు. జిల్లాలో సుమారు 1660 మంది ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల ఆధార్–బ్యాంక్ ఖాతా లింకింగ్ పూర్తికాలేదన్నారు. ఆధార్ , బ్యాంక్ ఖాతా అనుసంధానించు ప్రక్రియ తక్షణమే పూర్తిచేయాలని రాష్ట్ర అధికారుల నుంచి ఆదేశాలు అందాయని వారు తెలిపారు. బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ లేని సంబంధిత జాబితాను వెంటనే డబ్ల్యూ ఈఏలు, డబ్ల్యూడిపిఎస్ లకు పంపించా లన్నారు. ప్రతి వెల్ఫేర్ అసిస్టెంట్ విద్యార్థులను లేదా... వారి కుటుంబాలను వ్యక్తిగతంగా సంప్రదించి... విద్యార్థి ఆధార్ నంబర్‌ను బ్యాంక్ ఖాతాతో ఎన్పీసీఐఎల్ మ్యాపింగ్ చేయించాలన్నారు.ప్రతి రోజు పురోగతిని సమీక్షిస్తూ వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమన్వయం చేయాలన్నారు. ఈ ప్రక్రియను జూన్ 15 కు పూర్తిచేసి తగు నివేదికలను సమర్పించాలన్నారు.

## కంచి సముద్రంలో కార్డెన్ సెర్చ్



లేపాక్షి,మేజర్ న్యూస్: మండలంలోని కంచి సముద్రం గ్రామంలో శుక్రవారం ఉదయం హిందూపురం రూరల్ సిఐ జనార్దన్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా 100 కాల్, బాల్య వివాహాలు, శాంతి భద్రతలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామం లోకి కొత్తవారు ఎవరైనా ప్రవేశించినా, అక్రమంగా మద్యం అమ్మితే, బెల్ట్ షాపులు నిర్వహించిన తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేంద్ర పోలీసులు పాల్గొన్నారు.

## అనంతపురం రూరల్ మండల వ్యవసాయ అధికారి బాధ్యతల స్వీకరణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండల వ్యవసాయశాఖ అధికారిగా వెంకట కుమార్ శుక్రవారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన జిల్లా వ్యవసాయ శాఖ జెడి కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ... రిక్వెస్ట్ బదిలీలలో అనంతపురం రూరల్ మండలానికి నియమితులయ్యారు. ఇక్కడ ఏవోగా పనిచేస్తున్న శశికళ ఐదేళ్ల తప్పనిసరి బదిలీల్లో జిల్లా జెడిఎ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వెంకట్ కుమార్ కు మండల ఏఈఓ లు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శుక్రవారం తల్లికి వందనం పథకంలో లబ్ధి పొందిన తల్లులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చిత్ర పటాలకు శుక్రవారం జాతీయ రహదారిపై పాలాభిషేకం తో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. బూత్ కమిటీ కన్వీనర్ చాకివేల శిరీష మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్న అందరికీ తల్లికి వందనం ద్వారా తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ కావడంతో మహిళలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఏడాది కూటమి ప్రభుత్వం సుపరిపాలన లోని అనేక సంక్షేమాలు అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రియాంక, అంజలి, వనజ,జానకి, నాజియా, మస్తాన్, మహిళలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు ముమ్మరం



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ .జగదీష్ ఆదేశాలతో వాహనాల తనిఖీలలో నగర సి.ఐ లు, ఎస్సైలు పాల్గొన్నారు. గంజాయి, అక్రమ మద్యం, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా లోతుగా తనిఖీ చేశారు. అంతేకాకుండా... రోడ్డు భద్రతపై దృష్టి సారించారు. ఆటోలలో అధిక లోడ్ తో ప్రయాణీకులు తరలించకుండా , మద్యం సేవించి వాహనాలు నడపకుండా, త్రిబుల్ రైడింగ్ వెళ్లకుండా తనిఖీ చేశారు. అనంతపురం వన్ టౌన్, టూటౌన్ , త్రీటౌన్, ఫోర్త్ టౌన్ రూరల్ మరియు ట్రాఫిక్ పోలీసులుముఖ్య కూడళ్లు, ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీ నిర్వహించి ట్రాఫిక్ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. నగరంలో వాహనాల రాకపోకలు సులువుగా సాగేలా చర్యలు చేపట్టారు.

# విద్యార్థి మిత్ర కిట్స్‌లో అందని బ్యాగులు..

పుట్టపర్తి, మేజర్ న్యూస్: సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ లో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు అందలేదు. శ్రీ సత్య సాయి జిల్లాలోని 32 మండలాల పరిధిలో ప్రభుత్వ , ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర ద్వారా దాదాపు 2279 రూపాయల విలువగల బ్యాగులను ఉచితంగా అందజేస్తుంది.శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ కిట్లలో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్, డిక్షనరీ, బెల్ట్, షూస్, యూనిఫామ్ ఇవ్వాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ కిట్లను పాఠశాల ప్రారంభం రోజు విద్యార్థులకు ఇవ్వాలని సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా ఏర్పాట్లు చేసింది. గత నెల రోజులు నుంచి ఎంఆర్సి కేంద్రాలకు సరఫరా అయిన కిట్స్ అక్కడినుంచి పాఠశాలలకు సరఫరా అయ్యాయి. అయితే కిట్ లో ప్రధానమైన బ్యాగ్ లు ఇప్పటివరకు పాఠశాలలకు చేరలేదు. ప్రభుత్వం ద్వారా సరఫరా అయిన పుస్తకాలు, యూనిఫామ్ తదితర వాటిని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు అందజేస్తున్నారు. వీటన్నిటిని సరఫరా చేసిన అధికారులు ప్రధానమైన బ్యాగ్ లను సకాలంలో అందించలేకపోయారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో



1.35 లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండగా వారికి సంబంధించిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ లో భాగంగా బ్యాగులను ప్రభుత్వం ఇప్పటివరకు జిల్లాకు సరఫరా చేయలేదు. వచ్చే నెల ఐదో తేదీ ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన కిట్స్ అందజేస్తామని అధికారులు పేర్కొంటున్నారు. పాఠశాల ప్రారంభం రోజున విద్యార్థులకు అవసరమైన పుస్తకాలతో పాటు ఇతరత్రా సామాగ్రిని అందజేస్తామని ప్రభుత్వం పేర్కొనగా, అందులో ప్రధానమైన బ్యాగులు ఇప్పటివరకు జిల్లాకు చేరకపోవడం గమనార్హం.

## భక్తిశ్రద్ధలతో హోమం



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలో నింకంపల్లి రోడ్డు లో ఉన్న శ్రీ విద్యారణ్య ఆవాసము నందు పాఠశాల ప్రారంభోత్సవం సందర్భంగా వివేకానంద యోగ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వైదిక పద్ధతిలో హోమ నిర్వహించారు. హోమ నిర్వాహకులు వెంకటేష్ మాట్లాడుతూ హోమ నిర్వహించుకోవడం వల్ల వాతావరణ శుద్ధి అయి వర్షాలు బాగా వచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా రాధాకృష్ణ, అధ్యక్షులు జయప్రకాష్, కరే రమేష్, బద్రీనాథ్, దేవాంగం శంకరప్ప, రవి కుమార్ ప్రధానాచార్యులు ఆనందకుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ విద్యారణ్య ఆవాస కమిటీ వారు ప్రసాద వితరణ చేశారు.

## నేడు ఎస్ఎస్ డాన్స్ స్టూడెంట్స్‌ల మెగా షో

అమరాపురం మేజర్ న్యూస్ జూన్ 13: మండల కేంద్రంలోని స్థానిక నీలాద్రి కాంప్లెక్స్ ఫస్ట్ ఫ్లోర్ నందు గత 26 04 2025 నుండి ఎస్ఎస్ డాన్స్ స్టూడియో సమ్మర్ క్లాసులు నిర్వహించిన నేటి వరకు డాన్స్ క్లాస్ విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభను ప్రజలకు తెలియజేయు ఎస్ఎస్ డాన్స్ స్టూడెంట్స్ ల మెగా షో కార్యక్రమం నేడు శనివారం సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు సునామిత్ శివ ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి, మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, తెదేపా నాయకుడు, వ్యాపారవేత్త పి ఎస్ మారుతి ప్రసాద్, కేఎన్ఎం శివకుమార్, కృష్ణ హార్డ్వేర్ శ్రావణ్ పాటిల్, కే.ఎన్ సురేష్ హాజరవుతున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు యాంకర్ రమేష్ నీల్, డాన్స్ మాస్టర్ అఖిల్ జానీ పాల్గొంటా రన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలం ప్రజలు డాన్స్ స్టూడెంట్స్ వారి తల్లిదండ్రులు నృత్య కళాకారుల అభిమానులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు సునామి శివ కోరారు.

## నర్సులకు ఆఫ్లైన్ ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించాలి

అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఇటీవల చేపడుతున్న నర్సుల కౌన్సెలింగ్ లో తప్పనిసరిగా ఆఫ్లైన్ బదిలీలను చేపట్టాలని జిల్లా నర్సింగ్ అసోసియేషన్ ఆర్పీ పద్మావతి, కార్యదర్శి లతా లు డిమాండ్ చేశారు. బదిలీల ప్రక్రియలో ఆన్లైన్ విధానం ద్వారా తలెత్తుతున్న అనేక ఇబ్బందుల నేపథ్యంలో వాటికి సంబంధించి వివరాల ప్రక్రియ అస్పష్టంగా ఉండడంతో తప్పనిసరిగా ఆఫ్లైన్ కౌన్సెలింగ్ నిర్వహించాలని కోరారు. నర్సులకు ప్రధానంగా ఖాళీలు, దీర్ఘకాలిక ఉద్యోగాల వివరాల ప్రదర్శనలో పూర్తిగా విఫలమైందని దీని ద్వారా తమకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. దీంతో నర్సులు తీవ్ర మానసిక ఒత్తిడి కి లోనై అనేక ఇబ్బందుల పాలవుతున్నారని దీంతో తప్పనిసరిగా ఆఫ్లైన్ ద్వారా తమకు బదిలీల ప్రక్రియ కొనసాగించాలని ఆర్పీకి విన్నవించారు.

## మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ హామీ ఇంకెప్పుడు నెరవేరుస్తారు?

### – మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిందని, ఎన్నికల ముందు రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ హామీలను ఇంకెప్పుడు నెరవేరుస్తారని ఏపీ మహిళా సమైక్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పార్వతి ప్రసాద్, పద్మావతిలు విమర్శించారు. శుక్రవారం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద బస్సుల్లో మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళలు జెండాలు పట్టుకొని వినూత్న నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే మహిళలకి ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం హామీ ఇచ్చి, నెరవేర్చకపోతే మహిళలందరూ నిలదీస్తున్నారని, వెంటనే ఉచిత ప్రయాణ హామీలను నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నగర అధ్యక్ష కార్యదర్శు లు యశో దమ్మ, జానకి, నాగమ్మ, అరుణ, ఓబులమ్మ, లక్ష్మీదేవి ,లలిత ఖదీజా ,వెంకటలక్ష్మి, లీలావతి, శ్యామల, లలిత, పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పగడాల జగన్నాథ్



మడకశిర, మేజర్ న్యూస్: మడకశిర నగర పంచాయతీ కమిషనర్ గా శుక్రవారం స్థానిక పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం లో పగడాల జగన్నాథ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపాలిటీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. పట్టణంలో నెలకొన్న ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి నగర పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ట్రై సైకిల్ పంపిణీ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండల పరిధిలోని మామిళ్ల కుంట క్రాస్ కు చెందిన ఇరువురు నిరుపేదలకు ట్రై సైకిల్ లను ఆర్డీవో సువర్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు . పుట్టపర్తికి చెందిన కిద్మత్. ఏ. కల్చ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటిని అందజేశారు. వీటిని సత్యసాయి భక్తుల ద్వారా సేకరించినట్లు ఆయన తెలిపారు .మామిళ్లకుంట క్రాస్ కు చెందిన కేశప్ప, జమీల కు అందజేశారు. వీటిని స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా ఆర్డీవో చేత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకుడు అల్లా ప్రకాష్ మాధవి అలీ షాకీర్ రామాంజనేయులు ఆది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో ఆర్వో ప్లాంట్‌కు భూమి పూజ

**-కాలనీవాసుల సమస్యలు పరిష్కరించడమే మా బాధ్యత**
**-హరీష్ బాబు.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గంలోని ఇందిరమ్మ కాలనీలో పరిశుద్ధ త్రాగునీటి సరఫరా కోసం రివర్స్ ఆస్మోసిస్ (ఆర్వో) ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతొందని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం కాలనీలో భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, కాలనీవాసులకు పరిశుద్ధమైన త్రాగునీరు అందించడం మంత్రి ముఖ్య లక్ష్యం అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఆయన అహర్నిశంగా శ్రమిస్తున్నారన్నారు. వారి మార్గదర్శకత్వంలో జరుగుతున్న ఈ ఆర్వో ప్లాంట్ నిర్మాణం ద్వారా కాలనీవాసులకు శాశ్వతంగా త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుంద న్నారు. ఈ గొప్ప పనికి కారకులైన మంత్రికీ, హరీష్ బాబు మరియు సంస్కృతి స్వచ్ఛంద సంస్థకి కాలనీ వాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, రవీంద్ర రెడ్డి, నాగార్జున, చిలకల సుధాకర్, పూలకుంట్ల మహే ష్, నరసింహ యాదవ్, శ్రీ రాములు, అది రెడ్డి, కుళ్లా యప్ప నాగమణి, సరస్వతి, రాములమ్మ స్థానిక కాలనీవాసులు, సేవాసంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్‌సిక్స్ పథకాల అమలులో మరో ముందడుగు..

**- హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య**
**-తల్లికి వందనం పథకం కింద తల్లుల అకౌంట్లో డబ్బులు...**
**-సీఎంచిత్రపటానికి పాలాభిషేకం**

**రామగిరి మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ఉంది. సూపర్ సిక్స్ హామీలు భాగంగా తల్లికి వందనం పథకం కింద రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యామంత్రి లోకేష్ బాబు పథకాన్ని ప్రారంభించగా శుక్రవారం ఉదయం తల్లుల అకౌంట్లో డబ్బులు జమ అయ్యాయి. రామగిరి మండలంలోని కుంటిమద్ది పంచాయతీ సుద్దుకుంటపల్లి తండాలో హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, రామగిరి టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు ,తల్లులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కుటుంబంలో మొత్తం ఎంత



మంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు అకౌంట్లో జమైనందుకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో కుంటిమద్ది గ్రామ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యోగా చేస్తే మానసిక ఒత్తిడి దూరం..

**.ఎంపీడీఓ భాస్కర్**



**శింగనమల,మేజర్ న్యూస్ :** యోగాసనాలు క్రమ పద్ధతిలో చేస్తే మన ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతిరోజు యోగా చేస్తే మానసిక ఒత్తిడి దూరం అవుతుందని ఏంపీడీఓ భాస్కర్ తెలియజేశారు.శింగనమల మండల కేంద్రంలోని ఏంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ఫిజియోథెరఫి నిపుణులు బి.రమేష్ ,ఏ.సంతోష్ నిజాం ఇన్ స్ట్యూట్ వారి ఆధ్వర్యంలో యోగా వలన కలిగే ఉపయోగాలను తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వలన సంతోషంగా ఆరోగ్యంగా ఉంటూ హాస్పిటల్ వెళ్లే పని తగ్గుతుందన్నారు.ప్రతిరోజు 45 నిమిషాలు యోగా మెడిటేషన్ కు కేటాయించి యోగాసనాలు మెడిటేషన్ చేయడం వలన మిగిలిన టైం రోజంతా సంతోషంగా ప్రశాంతతతో ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో వ్యక్తి మృతి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** వ్యవసాయ తోటలో పనులు చేస్తుండగా పాముకాటుకు గురై కుమ్మరి అశోక్ (33) మృతి చెందిన సంఘటన మండలంలోని బీఎన్ హళ్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మృతుడు కూలీ పనులు చేసుకుని జీవనం సాగించేవాడన్నారు. పనులు చేస్తున్న సమయంలో పాము కాటుకు గురికావడంతో కుటుంబసభ్యులు గమనించి హుటాహుటిన రాయదుర్గం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యం అనంతరం పరిస్థితి విషమించడంతో వైద్యులు అనంతపురం ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేశారు. అంబులెన్స్ లో అనంతపురం తీసుకెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య లక్ష్మి, ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నట్లు బంధువులు తెలిపారు.

## విమాన ప్రమాద మృతులకు ఘన నివాళి



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** అహమ్మదాబాద్ లోని ఎయిర్ ఇండియా విమానం కూలిన ప్రమాదంలో మృతి చెందిన వారికి ఆత్మకు శాంతి చేకూ రాలని శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మొండెం రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కోనపల్లి రమణా రెడ్డి, సర్పంచ్ హైటెక్ రమణ, మైనార్టీ నాయకులు నజీర్, రాజప్ప, మంజునాథ, హరి, ఆదిమూర్తి, గోవింద్ రెడ్డి, వీరారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పర్వత రెడ్డి, సుకూర్, నరసింహారెడ్డి, మన్సూర్, ఫయాజ్, లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## తల్లికి వందనం సొమ్ము జమపై సంబరాలు

**-ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి టిడిపి నాయకుల పాలాభిషేకం**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సూపర్ సిక్స్ హామీలల్లో ఒకటైన తల్లి వందనం పథకంను రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రారంభించి ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకో వడంతో ఆత్మకూరు మండల టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, హిందుపురం పార్లమెంట్ అధికారి శశాంక్ బాబూ ఆధ్వర్యం లో విద్యార్థులు, తల్లులు,చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్రంలో ఎంత మంది పిల్లలు చదువుతూ ఉంటే అంత మందికి డబ్బులు అకౌంట్ లో జమైనందుకు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు లు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమము లో మాజీ కన్వీనర్లు వేణుగోపాల్, మనోరంజన్, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటనారాయణ, హిందూపురం పార్లమెంట్ మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, వడ్డే సరళఅమ్మ ,ఆత్మకూర్ ఉన్నత పాఠశాల చైర్మన్ బొమ్మయ్య, నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ కార్యదర్శి ఆనందు పాల్గొన్నారు.

## రామగిరి డిప్యూటీ తహసీల్దారు బాధ్యతల స్వీకరణ



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నూతన బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్ కు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాన్ని ఇచ్చి అభినందనలు తెలియజేశారు. రవికుమార్ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ నుంచి వచ్చినట్లు సమాచారం. రామగిరి తహసిల్దార్ ఆఫీస్ లో పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ అగలి కి బదిలీ అయినట్లు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన నూతన డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ,విఆర్వోలు పాల్గొన్నారు.

## తాడిమర్రి వ్యవసాయ అధికారి బాధ్యతల స్వీకరణ



**తాడిమర్రి ,మేజర్ న్యూస్** మండల వ్యవసాయ అధికారిగా శేఖర్ నాయక్ శుక్రవారం నాడు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో అగలి మండలంలో వ్యవసాయ అధికారిగా పనిచేసిన శేఖర్ నాయక్ , విస్తృతమైన అనుభవం, వృత్తిపరమైన నిబద్ధతతో వ్యవసాయ రంగంలో తనదైన ముద్ర వేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శేఖర్ నాయక్ మాట్లాడుతూ, మండలం లోని రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని, వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడానికి తనవంతు ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతికతను రైతులకు అందుబాటులోకి తీసుకురావడం, పంట దిగుబడులను పెంచడానికి తగిన సలహాలు, సూచనలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన హామీ ఇచ్చారు. శేఖర్ ఈ బాధ్యతలను స్వీకరించడం పట్ల మండలం లోని రైతులు, వ్యవసాయ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో వ్యవసాయ రంగం మరింత ప్రగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాడిమర్రి వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న రమాదేవి అనంతపురం ఫర్టిలైజర్ ల్యాబరేటరీ బదిలి అయ్యారు .

## లక్ష్మీవెంకటేశ్వరస్వామికి వెండికాసుల హారం అందజేత



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో వెలసిన శ్రీలక్ష్మీవెం కటేశ్వ రస్వామికి ఎస్ఎల్వీ మార్కెట్ వీధికి చెందిన దాతలు మేడచం ద్రప్రసాద్, ఉషాదంపతులు వెండి కాసుల హారాన్ని బహుకరించారు. రూ. 75000 విలువచేసే వెండి కాసుల హారాన్ని శుక్రవారం ఆలయ కమిటి చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్ కు అందజేశారు. వెంకటేశ్వర స్వామి కి వెండి హారాన్ని అందజేయడం ఆ దంపతులకున్న భక్తి ప్రపత్తులకు నిలువెత్తు నిదర్శనమని ఆలయ చైర్మన్ జగదీష్ పేర్కొన్నారు. ఆలయ అర్చకులు రాజేశ్ దాతల పేరుతో ప్రత్యేక పూజలతో పాటు అర్చనలు, అభిషేకాలు నిర్వహించి ప్రసాదాలు పంపిణీ చేశారు.

## తల్లికి వందనంతో ఆనందంలో తల్లిదండ్రులు



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకంలో భాగంగా తల్లికి వందనం కార్యక్రమం కింద చదువుతున్న ప్రతి విద్యార్థికి రూ 15000 రూపాయలు చొప్పున తల్లుల అకౌంటు లోకి గురువారం ప్రభుత్వం జమ చేసింది. పిల్లల తల్లిదండ్రుల బ్యాంకు అకౌంట్లకి నేరుగా తల్లికి వందనం పడుతోంది. అందులో భాగంగా ధర్మవరం మండలం బిల్లు బొమ్మయ్యపల్లికి చెందిన చిన్నారులు సాత్విక్ యాదవ్, రిషిక లకు సంబంధించి తల్లికి వందనం కింద ఇద్దరు చిన్నారులకి కలిపి 30 వేల రూపాయలు వారి తల్లి నాగేంద్రమ్మ అకౌంట్ లో జమ కాగానే ఆ తల్లిదండ్రులు ఆనందం వెల్లి విరిసింది. ధర్మవరం మండలం మాజీ జడ్పిటిసి మేకల రామాంజనేయులు నాగేంద్రమ్మ కుటుంబాన్ని కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## అక్కమ్మ గుడిలో అన్నదానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం పరిధిలోని రెడ్డిచెరువుపల్లి పంచాయతీలో వడ్డిపల్లి గ్రామంలోని అక్కమ్మ గారి దేవస్థానం భక్తులకు అన్న దానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం దేవాలయంలో చేపట్టే పూజలలో భాగంగా ప్రత్యేక పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదలతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్టోర్ డీలర్ రమణ గగన్ కుమార్, ఎం వెంకటేష్, ఎన్ శ్రీనివాసులు, నారాయణస్వామి, గోవర్ధన్, వినోద్ మహేంద్ర, శేషాద్రి, హరీష్, శంకరప్ప మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చట్టాలపై అవగాహన ఉచిత న్యాయ సలహాలు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: కొత్తచెరువు మండల కేంద్రంలో టింబక్టివ్ కలెక్టివ్ ఆర్థిక సహకారంతో మహా శక్తి సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత న్యాయ సలహాలు, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆదిశక్తి సొసైటీ అధ్యక్షురాలైన అశ్వర్థమ్మ ,కొత్త చెరువు మండల సోసైటీ సీఈవో జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో గ్రామంతో మహిళలకు ఉచితన్యాయ సలహా లు చట్టాలపైన అవగాహన కల్పించారు ఈ సందర్భంగా త్రాగుడు, బాల్యవివాహాలపైన నాటిక రూపంలో మహిళలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాశక్తి నుంచి అసోసియేట్ “రవళి “ చెన్నెకొత్తపల్లి మండలం ఆదిశక్తి సొసైటీ సీఈవో కవిత సొసైటి పాలకవర్గం కమిటీ సభ్యులు, ఆదిశక్తి సిబ్బంది గ్రామంలోని మహిళలు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దొన్నికోటలో అంగన్వాడి బడి పిల్లలకు అక్షరాభ్యాసం



నల్లమాడ, మేజర్ న్యూస్ :పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో అంగన్వాడీ సెంటర్లలో పరిధిలోని గ్రామాలలో అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని ఆయా సెంటర్లో పరిధిలోని కార్యకర్తలు, ఆయాలు, డివిజన్ అధికారులు పాల్గొని కొత్తగా బడికి చేరిన పిల్లలకు అక్షరాభ్యాసం చేసి ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాల గురించి వారికి వివరించడం జరుగుతుంది. అందులో భాగంగానే మండలంలోని దొన్నికోట గ్రామంలో గ్రామ సర్పంచ్ రాగి నేను సరస్వతి,సూపర్వైజర్ సత్యవతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల ద్వారా మూడు సంవత్సరాల నుండి పైబడిన పిల్లలకు పౌష్టికాహారం అందించడం తో పాటు ఆట పాటలు అక్షరాలు నేర్పించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి సెంటర్లలో చిన్నపిల్లలు పెరుగుదలకు సంబంధించిన పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరే విధంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు నాయుడు, ఆయా గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్రకిట్లు పంపిణీ



అమరాపురం మేజర్ న్యూస్ జూన్ 13: మండల పరిధిలో హేమావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానోపాధ్యారాలు సి లీలావతి మరియు పాఠశాల కమిటీ చైర్మన్ సిద్దేశ్వరప్ప లు కలిసి సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ మేరకు పాఠశాలలు పూనమ్ ప్రారంభిస్తున్న సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం లక్షల కోట్లు వెచ్చించి ఖర్చు చేస్తోందన్నారు. కావున ప్రతి విద్యార్థిని ప్రభుత్వం ఆశించు ఆశయాలకు అనుగుణంగా నెరవేర్చే దిశగా మంచి విద్యాబుద్ధులు అభ్యసించి ఉత్తమ ప్రతిభను కనబరిచాలని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు బిజెపి రాజు, సీఆర్పీలు గురు శాంతమ్మ, ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శిరివరంలో రాయితీపై రైతులకు పశు దాణా పంపిణీ



లేపాక్షి, మేజర్ న్యూస్: మండలంలో శిరివరం పంచాయతీ లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 50 శాతం రాయితీతో పశు దాణా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ లేపాక్షి మండల కన్వీనర్ అభిలాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం ఉత్పత్తిని కాపాడడానికి రాయితీ పై పశువులకు నాణ్యమైన సమీకృత దాణా సరఫరా చేస్తున్నారని, తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడి రైతులకు 50 కిలోల సంచి రూ. 1110లకు అందిస్తున్నారని, రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు స్థానిక సర్పంచ్ నేత్రావతి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ హేమలత, రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

లేపాక్షి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని సిరివరం 3/11కేవీ సబ్ స్టేషన్ ఫీడర్ లైన్ లో మరమ్మత్తులు సందర్భంగా శనివారం (నేడు) విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ వెంకటేశులు తెలిపారు. శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అంతరాయం ఉంటుందని సిరివారం, కోడిపల్లి, తిరుమల దేవరపల్లి, గోపి దేవరపల్లి, గౌరీ గానిపల్లి, విభూదిపల్లి, మానంపల్లి నాగేపల్లి పై గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివే యడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ రక్తదాన దినోత్సవం

## – రక్తదానం చేసిన ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటు చేసిన ప్రపంచ రక్తదాన దినోత్సవంలో మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రక్త దానం అనేది ప్రతీ ఒక్కరూ చేయాల్సిన సామాజిక బాధ్యత అని రక్తం సరైన సమయంలో అందక పోవడం వలన చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. రక్త దానంపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాలు కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయని రక్త దానం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని బలహీనంగా మారుతారని అందరికీ ఓ అపోహ ఉంది. కానీ అది తప్పుడు అపోహ మాత్రమే అని తెలిపారు. నిజానికి రక్తదానం చేయడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలియజేశారు. రక్తదానం చేసిన వారికి మునిసిపల్ చైర్ పర్సన్



సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్.పి.డి.ఓ సరస్వతి, సూపరింటెండెంట్ లింగన్న, డి.సి.హెచ్.ఓ తిప్పే నాయక్, డాక్టర్ చరణ్ కుమార్, డిప్యూటీ ఎమ్.ఆర్.ఓ. మైనుద్దీన్, రిటైర్డ్ ఆర్డిఓ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారిగా అబ్దుల్ హక్ బాధ్యతల స్వీకరణ



నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ మండల వ్యవసాయ అధికారిగా అబ్దుల్ హక్ శుక్రవారం వ్యవసాయ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా నంద్యాల జిల్లా అవుకు మండలం నుంచి నల్లమాడ కు బదిలీపై రావడం జరిగిందన్నారు. ఇక్కడ పనిచేస్తున్న శంకర్ నాయక్ గోరంట్ల మండలానికి బదిలీ కావడం జరిగింది. నూతన వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ హక్ మాట్లాడుతూ రైతులకు నిత్యం అందుబాటులో ఉండి రైతు సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. వ్యవసాయ శాఖ సిబ్బంది రైతుల సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నూతన వ్యవసాయ శాఖ అధికారి కి మండల రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ఏఈవోలు స్వాగతం పలికారు.

## శ్రీ చైతన్య విద్యా సంస్థలు సీజ్ చేయాలి



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రీ ప్రైమరీ కి అనుమతులు లేకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ టెక్నో సి బ్యాచ్ ఐకాన్ పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు సీజ్ చేయాలని శుక్రవారం కదిరి ఎంఈఓ చెన్నకృష్ణకు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. అలాగే పాఠ్యపుస్తకాలు సైతం 10000 నుంచి 22 వేల వరకు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే దశల వారీగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఎంఈఓ కు ఫిర్యాదు చేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మహేంద్ర, ఎస్ఎఫ్ఐ నాయకులు బాబ్జాన్, మహేష్ నాయక్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం సిడిపిఓగా బాధ్యతలు స్వీకరించిన వరలక్ష్మి



హిందూపురం మేజర్ న్యూస్: – హిందూపురం ప్రాజెక్టు సమగ్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిగా ఎస్.వరలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం జరుగుతున్న సాధారణ బదిలీల్లో భాగంగా ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు సిడిపిఓ గా పనిచేస్తున్న శాంతి నుండి ఆమె బాధ్యతల స్వీకరించారు. వరలక్ష్మి గతంలో హిందూపురం డివిజన్ లో ఐసిడిఎస్ ఏ సి డి పి ఓ గా పనిచేసి బదిలీపై ధర్మవరం సిడిపివోగా వెళ్లారు. అక్కడి నుండి ఓడిసి లో సిడిపిఓ గా పనిచేశారు. అలాగే జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఓడి చెరువు నుండి హిందూపురానికి బదిలీపై వచ్చి సిడిపిఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ శాఖ పరిధిలో అమలు చేస్తున్న వాటిని అర్హత కలిగిన వారందరికీ లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తానన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



పరిగి మేజర్ న్యూస్: అత్యవసర మరమ్మత్తులు లైన్స్ కారణంగా పవర్ కటింగ్ ఉంటుంది అని పరిగి మండలం సబ్ స్టేషన్ పరిధిలోని కోడిగేనహల్లి శ్రీరంగరాజులపల్లి మోద ఊట్కూరు పంచాయతీలలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ఏఈ సంజీవప్ప ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 1 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇట్టి విషయంలో విద్యుత్తు వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

## మండల వ్యవసాయ అధికారిణిగా భారతి



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల వ్యవసాయ అధికారినిగా భారతి శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. నల్లచెరువు మండలం నుండి సాధారణ బదిలీల్లో భాగంగా తనకల్లు మండల వ్యవసాయ అధికారినిగా రావడం జరిగిందని పేర్కొన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఏవో శ్రీహరి నాయక్ బదిలీ పై కదిరి మండలానికి వెల్లినట్లు వారు తెలిపారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన భారతి కి వ్యవసాయ శాఖ సిబ్బంది స్వాగతం పలికారు.

## భూమి తగాదా 5 మంది అరెస్టు

### – సిఐ మారుతి శంకర్

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:భూమి తగాదాలు గొడవకు దిగి దాడి చేసిన ముద్దాయిలను ఐదు మందిని అరెస్టు చేశామని కొత్తచెరువు సీఐ మారుతి శంకర్ తెలిపారు. శుక్రవారం పుట్టపర్తి డిఎస్పి కార్యాలయంలో సిఐ విలేకరుల సమావేశం లో వెల్లడించిన వివరాల మేరకు కొత్తచెరువుకు చెందిన దాల్ మిల్లు సూరి అతడి భార్య మహాలక్ష్మి ఇరువురు కలిసి అనంతపురం కు చెందిన తిరుమల శెట్టి సుశీలమ్మకు కొత్తచెరువు పట్టణం ధర్మవారం రోడ్డులో గల సర్వే నెంబరు 446 లో 7.55 ఎకరముల భూమిని ఐదేళ్ల క్రితం విక్రయించారన్నారు. వారం రోజుల క్రితం ఆ స్థలంలో వేసిన కంచెను తొలగించమని సూరిని సుశీలమ్మ ఆమె కుమారుడు సాగర్ రెడ్డిని అడగగా అతను ఒప్పుకోకుండా గొడవ దిగాడన్నారు. కూలీలతో పాటు స్థలంలోకి వెళ్ళగా సూరి అనుచరులు మారణాయుధాలైన ఇనప రాడ్లు, కర్రలు, రాళ్లతో మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారన్నారు. ఈ గొడవలో సుశీలమ్మ కొడుకు సాగర్ రెడ్డి పైన ఇద్దరు డ్రైవర్లు, ఐదు మంది కూలీలపై దాడి చేయగా 9 మందికి బలమైన రక్త గాయాలు తగిలాయన్నారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని శుక్రవారం కొత్తచెరువు మార్కెట్ దగ్గర ముద్దాయిలు ఐదు మందిని వెల్డర్ ఆంజనేయులు, చిన్నగోడు కుళ్లాయప్ప, వలపి పెద్దన్న, బండ్ల ఆది నారాయణ, భయ్యమూతక మహేష్ లను అరెస్టు చేశామన్నారు. ఈ కేసులోమిగిలిన వ్యక్తులను త్వరలోనే అరెస్టు చేస్తామని వివరించారు.



# ఆసుపత్రి భద్రత వ్యవహారంపై ప్రత్యేక బృందం ఆగ్రహం

### - కాలం చెల్లిన ఫైర్ సేఫ్టీ పరికరాలపై తీవ్ర అసహనం
### - పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడతారా? అంటూ ప్రశ్నలు
### - ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత దుర్భరమైన పరిస్థితి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో భద్రతా ప్రమాణాల వ్యవహారం పై ప్రత్యేక భద్రత బృందం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటెలిజెన్స్ డి.ఎస్.పి సాయిరాం, ఏఆర్‌డిఎస్‌పి నీలకంఠేశ్వర రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా విభాగాలను వారు పరిశీలించారు. ప్రధానంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ప్రమాదం వాటిల్లితే ఇతర మార్గాల ద్వారా వెళ్లేందుకు కనీస సౌకర్యం లేకపోవడంపై వారు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యులు కూడా ఇక్కడికి వచ్చే రోగుల స్థితిగతులతో వారు తమపై వ్యవహరించే వ్యవహారంపై వారికి విన్నవించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కనీస భద్రత ప్రమాణాలను పాటించకుండా ఇష్టానుసారం గా ఫైర్ సేఫ్టీ వ్యవహారం నడుస్తోందంటూ తీవ్రంగా ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కనీస ప్రమాణాలు పాటించకపోవడంపై వారు అసహనం వ్యక్తం చేశారు. ఏదైనా ప్రమాదం వాటిల్లితే పరిస్థితి ఏమిటని అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించారు. కానీ ఎప్పటికప్పుడు పూర్తి ప్రమాణాలతో రోగులకు వైద్యం అందించడమే కాదు వారి ప్రాణాలకు రక్షణ కల్పించే దిశగా అడుగులు వేయాలని వారికి సూచనలు చేశారు. ఫైర్ సేఫ్టీ పరికరాలు కాలం చెల్లి ఏళ్లు



గడుస్తున్న కనీసం వాటిని మార్చాలని ఇంగిత జ్ఞానం కూడా లేదా అంటూ వారిని ప్రశ్నించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగ వ్యవహారంపై వారు మండిపడ్డారు. ప్రమాదాలు జరగడమే కాదు ఏదైనా సంఘటన చోటు చేసుకుంటే కనీసం సీసీ కెమెరాల ఏర్పాటులో కూడా తీవ్ర నిర్లక్ష్యం వహించారని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ప్రత్యేకంగా డ్రోన్ కెమెరా వినియోగించి భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. కేవలం ఒక మార్గమే కాకుండా ఇతర మార్గాలను కూడా ప్రమాదాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రోగులు మాత్రమే కాకుండా ఇక్కడ పనిచేసే సిబ్బంది ఉద్యోగులకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.

వీటి కోసం సెక్యూరిటీ సిబ్బంది కూడా పూర్తి అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఏవో రవికుమార్, ఆర్ ఎం ఓ లు, టూ టౌన్ సీఐ శ్రీకాంత్ యాదవ్, ఆర్ అండ్ బి ఏ ఈ కావ్య, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్లు శ్రీనివాసులు లింగమయ్య ఆర్డబ్ల్యూఎస్ రామారావు, బయో మెడికల్ ఇంజనీర్ సురేష్, గురు బసవ, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు 'అనంత'లో దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం

### - పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు కార్యక్రమం నిర్వహణ
### - లోటుపాట్లు లేకుండా తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలి - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఈనెల 14వ తేదీన అనంతపురం నగరంలో దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోం దని, ఈ కార్యక్రమం కోసం లోటుపాట్లు లేకుండా తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం రాత్రి అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈనెల 14వ తేదీన దివ్యాంగులతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లు, తహసి ల్దార్లు, ఎంపీడీవోలు, ఆయా శాఖల జిల్లా అధికా రులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్రలో భాగంగా నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు దివ్యాంగులతో నిర్వహించే రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుం డా అన్ని ఏర్పా ట్లు చేపట్టాల న్నారు. యోగా చేసేందుకు వీలుగా పెరేడ్ గ్రౌండ్లో మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకోసం దివ్యాంగులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఆయా మండలాలు, గ్రామాల నుంచి దివ్యాంగులను తీసుకు వచ్చేందుకోసం రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని, వారిని జాగ్రత్తగా తీసుకువచ్చి, తీసుకు వెళ్లేలా ఎక్కడ సమస్య రాకుండా అధికారులు పక్కా ప్రణాళికతో ఉండాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ఉదయం 6:30 గంటలకల్లా పెరేడ్ గ్రౌండ్ కి చేరుకోవాలన్నారు. యోగా చేయడం ద్వారా కలిగే ఉపయోగాలు గురించి దివ్యాంగులకు, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు అర్థమయ్యేలా తెలియజేసేలా యోగాసనాలు చేయించాలన్నారు.



కార్యక్రమానికి వచ్చే వారికోసం టిఫిన్, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. గ్రౌండ్లో మెడికల్ క్యాంపులు, 108 వాహనం ఏర్పాటు చేయాలని, కార్యక్రమంలో పాల్గొనే వారికి అందించేందుకు సర్టిఫికెట్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం కోసం నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు.

రాష్ట్రస్థాయి దివ్యాంగుల యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఆయుష్ అధికారులు, యోగా గురువులు, తదితరులు పాల్గొన్నారు.

# అతిథి గృహా ఆవరణలో పందుల స్వైర విహారం..

### - వివిఐపీలు బస చేసే చోట తీవ్ర నిర్లక్ష్యం..

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం పర్యటనకు విచ్చేసే ప్రజా ప్రతినిధులైనా.. అధికారులైనా.. వివిధ కార్పొరేషన్ల చైర్మన్లైనా.. ఇతర వివి ఐపీలైనా.. ఎవరు వచ్చినా అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహంలోనే బస చేస్తారు. పాత అతిథి గృహం శిథిలావస్థకు చేరడంతో పక్కనే రెండంతస్తుల మెడలో ఎనిమిది సూట్ రూములతో అధునాతన వసతులతో అతిథి గృహాన్ని నిర్మించారు. విశాలమైన ప్రాంగణం ఉండడం.. వివిఐపిల ప్రోటోకాల్, భద్రతకు అనుకూలంగా ఉండడంతో ఆర్ అండ్ బి అతిథి గృహంలో బస చేసేందుకు అనంతపురం కు వచ్చే ప్రముఖులు మొదటి ప్రాధాన్యత ఇస్తుంటారు. అయితే అలాంటి ఆర్ అండ్ బి అతిథి గృహ ప్రాంగణం పర్యవేక్షణ లేమి తో తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. పందులు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్న ఇక్కడ పట్టించుకునే నాథుడే లేడు.

ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యానికి తావులేని పర్యవేక్షణ ఉంచే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు

## హిందూపురం మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున బాధ్యతలు స్వీకరణ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపల్ కమిషనర్ గా మల్లికార్జున శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాసులు మాతృ శాఖకు బదిలీ అయ్యారు. ప్రొద్దుటూరు కమిషనర్ గా పనిచేస్తున్న మల్లికార్జున ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవం ఉండటంతో ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులను సమన్వయం చేసుకొని పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్ కు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికి బొకేలు అందజేసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలను అమ్ముతున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

**కార్పొరేట్ విద్యాసంస్థలపై వేసిన త్రిమన్ కమిటీ నివేదిక బయట పెట్టాలి**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య స్కూల్ దగ్గర ధర్నా**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని పుస్తకాల పేరుతో వేల రూపాయల వ్యాపారం చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యా సంస్థ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహమూర్తి, శేషం మహేంద్ర మాట్లాడుతూ జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ప్రైమరీ, ప్రీ ప్రైమరీ, అనుమతిలు లేకపోయినా, విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ తల్లితండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పుస్తకాలను విద్యాసంస్థలు అమ్మకుండా ఆన్లైన్ ద్వారా జొమాటో, స్విగ్గి రూపంలో ఇంటికి శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యాల పుస్తకాలను పంపుతున్నారు. అనుమతులు లేకుండా ప్రీ ప్రైమరీ కి అక్రమంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో విచ్చలవిడిగా ఇంటర్నేషనల్ పేరుతో రెండు లక్షల రూపాయల నుంచి మూడు లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్న విద్యా దోపిడి విద్య మాఫియా చేస్తున్న విద్యాశాఖ అధికారులు విద్యాసంస్థల వైపు కన్నెత్తి కూడా చూడ కూడా వాళ్ళు ఇస్తున్నటువంటి మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారని పేర్కొన్నారు. జిల్లా డీఈఓ నెల క్రితం కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ పుస్తకాల వ్యాపారం ముందస్తు అడ్మిషన్లు అనుమతులు లేకుండా నడుపుతున్న వాటిపైన త్రీ మాన్ కమిటీ నియమించి వాటిని అరికడతామని హామీ ఇచ్చినప్పటికీ ఆ త్రీమాన్ కమిటీ ఎటువైపు పోయిందని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యా సంస్థలలో సి బ్యాచ్ ఐకాన్ ఐపీఎల్ ఒలంపియాడ్ టెక్నో రకరకాల గ్రూపులు ఏర్పాటు చేసే లక్షల రూపాయల ఫీజుల దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టకపోతే పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అభిలాష్, చంద్ర శేఖర్, మహేష్, జగన్మోహన్, భరత్, పవన్ కుమార్, కార్తీక్, నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆటో మోటార్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలి

**ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రభుత్వం ఆటో మోటార్ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు పరచాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్, నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో మోటార్ కార్మికులకు ఎన్నికల హామీలుగా ఇచ్చిన జీవో నెంబర్ 21ఆటో మోటార్ కార్మిక రంగానికి వ్యతిరేకంగా ఉన్నదని అధిక పెనాల్టీలను కార్మికుల నుండి దోచుకొనడానికి ఉన్నదని తాము అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని, ఆటో మోటార్ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు అధికంగా ఉన్నాయని వాటిని తగ్గిస్తామని, వాహన మిత్ర పథకం కింద ప్రతి కార్మికుడికి 15000 రూపాయలు అందజేస్తామని, ప్రతి డ్రైవరు వాహన కొనుగోలుకు ఐదు శాతం వడ్డీతో నాలుగు లక్షల రూపాయలు బ్యాంకులోన్లు ఇప్పిస్తామని కార్మికులకు అనేక వాగ్దానాలను ఎన్నికల అప్పుడు కూటమి ప్రభుత్వం ప్రకటించడం జరిగినది. అయినా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు అమలు పరచలేదుని శుక్రవారం పొట్టి శ్రీరాములు సర్కిల్లో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 నెలల కాలంలోనే 1,50,000 కోట్ల రూపాయలను అప్పులు చేయడం జరిగినది. కానీ కార్మిక సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా అమరావతి రాజధాని, పోలవరానికి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడానికి వేల కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరుగుతున్నది. ఆటో మోటార్ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు పరచకుండా ద్రోహం చేస్తున్నదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆటో మోటార్ రవాణా కార్మికులకు ఎన్నికల హామీలను అమలు పరిచే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని ప్రభుత్వానికి తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, రామ్ దాస్, ఆటో యూనియన్ నాయకులు గోపి, రామంజి, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు షేక్షావలి, భాషా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# పి.నారాయణపురం అంగన్వాడి సెంటర్‌లో సామూహిక అక్షరాభ్యాసం



**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండల పరిధిలోని పి. నారాయణపురం గ్రామం నందు అంగన్వాడి సెంటర్ యందు శుక్రవారం కొత్తగా పాఠశాలలో చేరిన పిల్లలకు అక్షర అభ్యాసం కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 9వ తేదీ నుండి 17వ తేదీ వరకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం అంగన్వాడి కేంద్రాలలో ప్రారంభించాలని రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం పిలుపునివ్వడం జరిగిందని అన్నారు,మూడు సంవత్సరాల పూర్తిగా నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని.ప్రతి దినముఒక్క కోడిగుడ్డు, నూరు శాతం,ఒక్క పూటా వేడి భోజనంపెట్టడంజరుగుతుంద`ని,పాలు,ఆట,పాటల ద్వారా చదువు నేర్పించడం, అలాగే 3,4 సంవత్సరాల పిల్లల కు పి పి టి1, పి పి టి 2 బుక్స్ కూడా పిల్లలకుఇవ్వడంజరుగుతుంది అని ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలకు పిల్లలను పంపడం వలన డబ్బులు ఖర్చు పెట్టే కంటే స్థానికంగా ఉండే అంగన్వాడీ కేంద్రంలో చేర్చడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని సిడిపిఓ శ్రీదేవి పిల్లల తల్లులకు తెలియజేశారు.ఏ సి డి పి ఓ ఎల్లమ్మ మాట్లాడుతూ ప్రతి రోజు 9:00 గంటలకు పిల్లలను శుభ్రంగా అంగన్వాడీ కి పంపించాలని కొత్త సంవత్సరం క్యాలెండర్ ప్రకారం పిల్లల కు చదువు చెప్పాలని టీచర్లకు ఆయాలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్అరుణ, కోఆర్డినేటర్ పర్వతమ్మ, రామ్మోహన్అంగన్వాడీ కార్యకర్తలు రాజమ్మ,లక్ష్మీ కాంత,లక్ష్మీదేవి,అక్కమ్మ,రామాంజినమ్మ, పిల్లల తల్లింద్రులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం బాధాకరం



**ధర్మవరం మేజర్ న్యూస్:** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తిపరమేశ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేఖరుల సమావే శంలో మాట్లాడారు.. అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనలో దాదాపు 20 మందికి పైగా మృతి చెందడం అందులోనూ ఈ ఘటనలో కొన్ని కుటుంబాలు పూర్తిగా చనిపోవడం బాధాకరమైన విషయం అన్నారు. అదేవిదంగా ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకో వాలని ఆయన ఆకాంక్షించారు. 1950లో రైలుపట్టాలు తప్పినప్పుడు నైతిక బాధ్యత వహించి లాల బహుదూర్ శాస్త్రీ తన పదవికి రాజీనామా చేశారన్నారు. ప్రస్తుత అహ్మదాబాద్ విమాన ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రదానమంత్రి నరేంద్రమోదీ, హొూంమంత్రి అమిత్షా, పౌరవిమానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రక్తదాన అవగాహన సదస్సు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో సత్య సాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్బంగా రక్తదానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్బంగా 55 బ్లడ్ యూనిట్స్ కలెక్ట్ చేయడం జరిగిందని రక్త దాతలకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్బంగా బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ సర్వీసెస్ వారి ఆదేశాల మేరకు ఫోమ్ బోర్డ్స్ మరియు పాంప్లేట్స్ ఇనాగురేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ లింగన్న, జిల్లా డి ఎల్ ఏ టి ఓ తిప్పయ్య, దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం, డిసిహెచ్ మధుసూదన్, మెడికల్ ఆఫీసర్ చరణ్ కుమార్, ఎంపీడీఓ శ్రీమతి సరస్వతి, రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ, చైతన్య ప్రాజెక్ట్ డైరెక్టర్, గంగిరెడ్డి, బ్లడ్ బ్యాంకు సిబ్బంది, చైతన్య సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**చోళ సముద్రంలో విద్యార్థినీ**

# విద్యార్థులకు కిట్లు పంపిణీ..



**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలలో చైర్మన్ల ప్రజా ప్రతినిధులు తెదేపా నాయకులు ఆధ్వర్యంలో విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేశారు. చోళ సముద్రం గ్రామం నందు సర్పంచ్ వడ్డే రమాదేవి, పాఠశాల చైర్మన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మండల ప్రాథమికొన్నత పాఠశాలలో చుదువుకునే పిల్లల కోసం విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా విడుదల చేసిన స్కూల్ బ్యాగ్ లను, దుస్తుల కిట్టులను, పుస్తకాలను గ్రామపంచాయతీ సర్పంచ్,వడ్డే రమాదేవి పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగాసర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన బ్యాగ్ లు పిల్లల దుస్తులు అద్భుతంగ ఉన్నాయని అందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్,కి ప్రత్యేక ధన్యవాదములు ధన్యవాదములు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు సర్పంచ్ భర్త వడ్డే రాజు, ఈడిగ పాండు, ముత్యాలప్ప, తిప్పయ్య తదితర పిల్లల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# పోలీసుల సామూహిక యోగా సాధన



**అనంతపురం మేజర్ న్యూస్ క్రైమ్ :** అనంత పురం పోలీస్ పరేడ్ మైదానంలో ఏ.ఆర్, స్పెషల్ పార్టీ పోలీసుల కు హెూంగార్డులకు సామూహిక యోగ సాధన చేయించారు. రాష్ట్ర ప్రభుత్వం మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర" వేడుకలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని... మానసిక ప్రశాం తత, ఒత్తిడి నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడుతుందనే జిల్లా ఎస్పీ పిలుపుతో చేపట్టిన ఈకార్యక్రమం లో వివిధ యోగాసనాలను సుశిక్షితులైన చలపతి ద్వారా సాధన చేయించారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ లు పవన్ కుమార్, రాముడు, ఆర్ ఎస్ ఐ లు బాబ్జాన్, మగ్బుల్, రమేష్ నాయక్ , ఏ.ఆర్ , స్పెషల్ పార్టీ పోలీసులు, హెూంగార్డులు, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గంలోని శింగనమల,నార్పల, గార్లదిన్నె మండలాల వ్యాప్తంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో వాహన తనిఖీలు చేపట్టినట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు.మూడు మండలాలలోను ఎస్సైలు విజయ్ కుమార్ ,సాగర్ ,గౌస్ మహమ్మద్ భాషా వారి సిబ్బంది వారి పరిధుల్లో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు.శుక్రావారం రాత్రి నాయనపల్లి క్రాసులో వాహన తనిఖీలు నిర్వహించారు.పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేశారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టీవ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించినట్లు సీఐ తెలియజేశారు.

## పట్టణంలో నేడు విద్యుత్ అంతరాయం

హిందూపురం మేజర్ న్యూస్: - పట్టణంలో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు తెలిపిన వివరాలు 220/132/33 కేవీ విద్యుత్ ఉప కేంద్రం, సేవ మందిరం వద్ద చేపట్టుచున్న అత్యవసర మరమ్మత్తుల వలన శనివారం (14.06.2025 )ఉదయం 09.30 గంటల నుండి మధ్యాహ్నం 01.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని కావున పట్టణ విద్యుత్ వినియోగదారులు అంతరాయానికి సహకరించవలసినదిగా హిందూపురము విద్యుత్ శాఖ తరపున తెలియజేశారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదానం



హిందూపురం మేజర్ న్యూస్: - ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో, శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది. ప్రపంచ రక్త దినోత్సవం సందర్భంగా 55 బ్లడ్ యూనిట్స్ కలెక్ట్ చేయడం జరిగింది. రక్త దాతలకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్ సర్వీసెస్ వారి ఆదేశాల మేరకు ఫోమ్ బోర్డ్స్ , కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ సూపరిండెంట్ లింగన్న , సత్య సాయి జిల్లా డిఎల్ఎటిఓ తిప్పయ్య , దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం , డి సి హెచ్ మధుసూదన్ , మెడికల్ ఆఫీసర్ చరణ్ కుమార్, ఎంపీడీఓ సరస్వతి , రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ వారు, చైతన్య ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగిరెడ్డి, బ్లడ్ బ్యాంకు సిబ్బంది చైతన్య సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు ఈడిగ శ్రీనివాసులు ఆకస్మిక మృతి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని సలకం చెరువు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు అనంతపురం జిల్లా టిడిపి పార్లమెంట్ కోశాధికారి ఈడిగ శ్రీనివాసులు అనారోగ్యంతో బాధపడుతూ అకస్మికంగా మృతి చెందడం జరిగింది. శీనా మృతిపట్ల మండల టిడిపి నాయకులు,సలకం చెరువు గ్రామ టిడిపి నేతలు కార్యకర్తలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

శింగనమల మండలంలోని సలకం చెరువు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు అనంతపురం జిల్లా టిడిపి పార్లమెంట్ కోశాధికారి ఈడిగ శ్రీనివాసులు గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ మృతికి మాజీమంత్రి శమంతక మణి,సీనియర్ నాయకులు బలపనూరు అశోక్ తమ ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి తమను ఎంతో బాధించిందని, వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియచేశారు.